# విజయవంతమైన జాతీయలోక్ అదాలత్

• 658 కేసుల పరిష్కారం



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /జూన్ 20/అక్షరం న్యూస్ :నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శని వారం జడ్జి ఎం. హిమబిందు ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజ యవంతమైంది. ఈ సందర్భంగా వివిధ రకాల పెండింగ్ కేసులను పరస్పర రాజీ మా ర్గంలో పరిష్కరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మొత్తం 658 కేసులు ఇరువురి రాజీ మార్గం ద్వారా పరిష్కారం అయినట్లు జడ్జి ఎం. హిమబిందు తెలిపారు. ప్రజలు సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరగకుండా తక్కువ సమయంలో తక్కువ ఖ ర్చు తో తమ వివాదాలను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నా రు. రాజీ మార్గంలో కేసుల పరిష్కారం వల్ల ఇరువర్గాల మధ్య సత్సంబంధాలు కొనసాగడంతో పాటు న్యాయం త్వరితగతిన అం దుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి,సబ్ డివిజన్ ఎస్సైలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# మాట తప్పి రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

• మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

• రైతు బంధుపై పచ్చిఅబద్ధాలతో ప్రజల ను,రైతులను తప్పుదోవపట్టిస్తున్న ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /జూన్ 20/అక్షరం న్యూస్ :నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని భారత రాష్ట్ర సమితి నియోజ కవర్గ కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా మాట్లాడుతూఎన్నికల సమయంలో రై తులకు ఎన్నో గొప్ప హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఒ క్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను తీవ్రంగా నిరాశపరి చిందని మండిపడ్డారు.రైతుబంధు, పంటల కొనుగోలు, బోనస్, ఎరువులసరఫరా,సాగు నీటి సమస్యలు, విద్యుత్ సమస్యలతో రైతాంగాన్ని మోసం చేస్తూ వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆయన విమర్శించారు.రైతు పండించిన ప్రతి గింజకు విలు వ ఇవ్వాల్సిన ప్రభుత్వం, రైతుల కష్టాలను పట్టించుకోకుండా ప్రచారాలతో కాలం గడు పుతోందని అన్నారు. రైతు కన్నీళ్లతో రాజకీయాలు చేసే ప్రభుత్వానికి ప్రజలు తగిన స మయంలో గట్టి సమాధానం చెబుతారని హెచ్చరించారు.వ్యవసాయ మోటార్లకు మీ టర్లు పెట్టే ఆలోచన రైతుల ప్రయోజనాల కు పూర్తిగా వ్యతిరేకమని, రైతులపై అదన పు భారం మోపే ఇటువంటి నిర్ణయాలను రైతాంగం ఎప్పటికీ అంగీకరించదని స్పష్టం చేశారు.నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో బాండ్ పేపర్లపై రాసిచ్చిన హా మీలను నెరవేర్చకుండా ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వి మర్శించారు.రైతులకు ట్రాక్టర్లు,వ్యవసాయ పనిముట్లు, ఇతర సబ్సిడీలు భారీ ఎత్తున ఇచ్చామని చెబుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డినిజంగా ఎంతమందికి ఏ పథకం కింద ఎంత విలువైన సబ్సిడీలు అందించారో లబ్ధిదారుల పేర్లతో సహా ప్రజల ముందుంచా లని ఆయన సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,పట్టణపార్టీ అధ్యక్షులు నగేష్,మా జీ సర్పంచులు విట్టల్ రావు, రాజు నాయక్, రవీందర్ నాయక్, నాయకులు వెంకట్ నాయక్, మల్గొండ, చింటూ నరేష్, లక్ష్మణ్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు ఉన్నారు.

# మేడిపల్లి రూపాదేవి 2వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

చొప్పదండి /కరీంనగర్,జూన్ 20 (అక్షరం న్యూస్ )

చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవి 2వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సర్కారు బడులకు పెరుగుతున్న ఆదరణ

•నారాయణఖేడ్ ప్రభుత్వ పాఠశాలకు 'హౌస్‌ఫుల్' క్రేజ్.

•పాఠశాలలు ప్రారంభమైన 3 రోజుల్లోనే 'నో అడ్మిషన్స్' బోర్డులు




సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /జూన్ 20/అక్షరం న్యూస్ :నారాయణఖేడ్ మం డల పరిధిలోని ప్రభుత్వపాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతుండటంతో విద్యార్థు ల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు కాకుండా సర్కారు బడులవైపు మొగ్గు చూ పుతున్నారు.దీనికి ప్రత్యక్ష ఉదాహరణే సం గారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల. సాధారణంగా పాఠ శాలలు ప్రారంభమైన రెండు, మూడు నెల ల తర్వాత సీట్లు నిండిపోయి 'నో అడ్మిష న్స్' బోర్డులు పెడుతుంటారు. కానీ, ఇక్కడ విచిత్రంగా బడులు తెరిచిన కేవలం మూ డు రోజుల్లోనే అడ్మిషన్లు పూర్తిగా నిండిపో వడంతో పాఠశాల గేటు వద్ద "ప్రవేశాలు లే వు" అనే బోర్డును ఉపాధ్యాయులు ఏర్పాటు చేయాల్సి వచ్చింది.మూడు రోజుల్లోనే 120 కొత్త అడ్మిషన్లు.ఈ పాఠశాలలో గతే డాది టెన్త్ క్లాస్ పూర్తి చేసుకుని 185 మం ది విద్యార్థులు బయటకు వెళ్లగా,ఈ విద్యా సంవత్సరం ప్రారంభం రోజున 715 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే పాఠశాల పునఃప్రారంభమైన కేవలం మూడు రోజు ల్లోనే ఏకంగా మరో 120 మంది విద్యార్థు లు కొత్తగా అడ్మిషన్లు పొందారు. దీనితో పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 8 35 కి చేరింది.విద్యార్థుల రద్దీకి అనుగుణంగా ఏ, బీ సెక్షన్లను ఏర్పాటు చేసినప్పటి కీ... తరగతి గదులు (క్లాస్‌రూమ్స్) సరిపో కపోవడంతో, ఆరో తరగతి ఇంగ్లీష్ మీడి యంలో మినహా మిగిలిన అన్ని తరగతు ల్లో అడ్మిషన్లను నిలిపివేస్తూ పాఠశాల యాజమాన్యం బోర్డును తగిలించింది.ఏటా పె రుగుతున్న విద్యార్థుల సంఖ్య.. కానీ గదు ల కొరత!ఈ పాఠశాలకు ఉన్న ఆదరణ ఏ టా పెరుగుతోందని గత మూడేళ్ల గణాంకా లు స్పష్టం చేస్తున్నాయి.2022-23 విద్యా సంవత్సరం: 756 మంది విద్యార్థులు. 20 23-24 విద్యా సంవత్సరం: 800 మంది వి ద్యార్థులు2024-25 విద్యా సంవత్సరం: 880 మంది విద్యార్థులుప్రస్తుతం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో కలిపి మొత్తం 10వ తరగతి వరకు బోధిస్తున్న ఈ పాఠశాలలో కేవలం 13 తరగతి గదులు మాత్రమే అం దుబాటులో ఉన్నాయి. వాటిలోనే ప్రస్తుతం ఉన్న 22 మంది ఉపాధ్యాయులు విద్యార్థు లకు విద్యాబోధన చేస్తున్నారు. గతేడాది 880 మంది విద్యార్థులు ఉండటంతో గదు లు చాలక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది కూడా అడ్మిషన్లకు భారీ డిమాండ్ ఉన్నప్పటికీ, గదుల కొరత కారణంగానే వి ధిలేని పరిస్థితుల్లో అడ్మిషన్లను నిలిపివే యాల్సి వచ్చిందని స్థానికులు, ఉపాధ్యా యులు చెబుతున్నారు.పెరుగుతున్న వి ద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభు త్వం స్పందించి, ఈ పాఠశాలకు అదనపు తరగతి గదులను మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరు తున్నారు.

# మంగళపల్లి లో ఆత్మహత్య చేసుకున్న మహిళ



చొప్పదండి/ కరీంనగర్,జూన్ 20 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని మంగళపల్లి గ్రామానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకుందని చొప్పదండి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మంగళపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మి భర్త పేరు బాపురెడ్డి వయస్సు (65 సంవత్సరాలు ) కిడ్నీ లోని రాళ్లు మరియు షుగర్ బీపీ వ్యాధితో గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నదని, కిడ్నీలో రాళ్ల నొప్పి భరించలేక జూన్ ఇరవయవ తేదీ శనివారం ఉదయం ఇంట్లో ఎవరి లేని సమయం చూసి పురుగుల మందు తాగి కొట్టుకొనుచుండగా తన కుమారుడు చంద్రశేఖర్ చూసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో చనిపోవడం జరిగిందని, ఇట్టి విషయంపై తన కుమారుడు ఏనుగు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# రూపాదేవి జ్ఞాపకార్థం కోసం మారేడు చెట్టు నాటిన కాట్నపల్లి మాజీ ఎంపీటీసీ


•మొక్కలు నాటిన కాట్నపల్లివార్డ్ మెంబర్ కట్టెకోల తార లక్ష్మణ్



చొప్పదండి /కరీంనగర్, జూన్ 20 (అక్షరం న్యూస్ )

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి రెండవ వర్ధంతి సందర్భంగా శనివారం రోజు కాట్నపల్లి 4వ వార్డ్ మెంబర్ కటకోల తార లక్ష్మణ్ ఆధ్వర్యంలో కాట్నపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర రూపాదేవి జ్ఞాపకార్థంగా మారేడు చెట్టు నాటారు.ఈ సందర్బంగా కట్టెకోల తార లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడుతూ చెట్లను పెట్టి చెట్లకు కంచెతో తగు జాగ్రత్తలు తీసుకోని చెట్లను పెంచాలి రానున్న కాలంలో భావితరాలకు ఎంతో ఆహాల కరమైన వాతావరణాన్ని భావితరాలకు అందించే బాధ్యత మన అందరిదీ ముఖ్యంగా ఈ తరం వారిది.రూపాదేవి మేడం జ్ఞాపకార్థంగా చెట్టు పెట్టడం జరిగింది అలానే ప్రతి ఒక్కరు కూడా చెట్లను పెంచుకోవాలి అని అన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు



ఓదెల పెద్దపల్లి జూన్ 20(అక్షరం న్యూస్)

ఓదెల మండల నూతన తహసిల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వనజ నాయక్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనజా నాయక్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆమె పదవీకాలం విజయవంతంగా సాగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు దీనికి స్పందించిన తహసిల్దార్ వనజా నాయక్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ--పీఎంపీ విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, సిరిసేడు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ సీఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో తుపాకీ మిస్‌ఫైర్

జ్యోతినగర్, జూన్ 20: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్‌టీపీసీ సీఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో శనివారం ఉదయం తుపాకీ మిస్‌ఫైర్ ఘటన జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో ఓ సీఐఎస్ఎఫ్ జవాన్ స్వల్పంగా గాయపడినట్లు తెలిసింది.విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు, ఓ జవాన్ తన సర్వీస్ తుపాకీని శుభ్రం చేస్తున్న సమయంలో అందులో బుల్లెట్ ఉండటంతో ప్రమాదవశాత్తు తుపాకీ పేలినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో జవాన్‌కు స్వల్ప గాయాలయ్యాయని, అనంతరం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికాలేదు. సీఐఎస్ఎఫ్ అధికారులు కూడా ఈ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో మిస్‌ఫైర్‌కు గల కారణాలు, జవాన్ ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

# బాసర ట్రిపుల్ ఐటీకి బంధనకల్ విద్యార్థిని పొన్నం కీర్తన ఎంపిక



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -20(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలోని బంధనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థిని పొన్నం కీర్తన ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ బాసరలో సీటు సాధించింది కీర్తన తన కృషి, పట్టుదల నిరంతర శ్రమతో ఈ ఘనతను సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని కీర్తన నిరూపించిందన్నారు. ఆమె విజయం గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా 13 మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు రావడం చాలా సంతోషించదగిన విషయమని కొనియాడారు ఈ సంవత్సరం కూడా మరిన్ని విజయాలతో ముందుకు రావాలని సూచించారుఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు కీర్తనను అభినందిస్తూ, ఆమె ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఆమెను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు

# రైతులు సాదా బైనామా సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలి

**•తహసిల్దార్ వనజా నాయక్**



ఓదెల/ పెద్దపల్లి జూన్20(అక్షరం న్యూస్)

సాదా బైనామా సమస్యలను పరిష్కరించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని రైతులు వెంటనే పరిష్కరించుకోవాలని ఇన్చార్జి తహసిల్దార్ వనజ నాయక్ పేర్కొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో శనివారం తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలో సాదా బైనామా దరఖాస్తులు పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని లబ్ధిదారులు వారికి ఉన్నటువంటి సాదా బైనామా కాగితాలు సంబంధిత డాక్యుమెంట్స్ మా జిపిఓలకు చూపించి సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని సాదా బైనామా ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సాదా బైనామా ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకుని తమ భూమి హక్కులను చట్టబద్ధత చేసుకోవాలని పేర్కొన్నారు మండలంలో రైతులు తమ గ్రామాలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ అధికారులకు రైతులు పూర్తి సహాయ సహకారం అందించి భూములకు సంబంధించిన పాత రిజిస్ట్రేషన్ పత్రాలు విక్రయ ఒప్పందాలు పన్ను రసీదు పహానీలు ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలను జిపిఓ లకు సమర్పించాలని సూచించారు పూర్తి సమాచారం జిపిఓలకు అందించినట్లయితే అధికారులు పరిశీలించి అర్హులైన రైతులకు సమస్య త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు ఎలాంటి పత్రాలు లేదా అసంపూర్ణ సమాచారం కారణంగా దరఖాస్తులను పరిశీలనలో జాప్యం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు రైతులు ఎటువంటి అపోహలు తావివ్వకుండా నేరుగా అధికారులను సంప్రదించి సరైన సమాచారం పొందాలని మధ్యవర్తుల ఆశ్రయించి మోసపోవద్దని హెచ్చరించారు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు పారదర్శకంగా సాదాబైనా మా దరఖాస్తులు పరిశీలన జరుగుతుందని తెలిపారు మండలంలోని ప్రతి దరఖాస్తారునికి అర్హత కలిగిన రైతు అవకాశాన్ని వినియోగించుకోవాలని భూములకు సంబంధించిన సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని తెలిపారు మా అధికారులు జిపివోలు మీ ఇంటి దగ్గరికి వచ్చి మీకు అవగాహన కార్యక్రమం కూడా చేపడుతున్నారని దానికి తప్పకుండా సహకరించి మీ దగ్గర ఉన్న ఎటువంటి దరఖాస్తు కాగితాలు సాదా బాయి నామ డాక్యుమెంట్స్ ఆధారాలు సమర్పించి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు ఇప్పుడు గనక ఈ సాదా బైనామా సమస్యను పరిష్కరించుకోకపోతే మళ్లీ ఇలాంటి సమయం రాదని ఎప్పటికీ సమస్య పరిష్కారం కాదని పేర్కొన్నారు దయచేసి అందరూ రైతులు సాదా బైనమా దరఖాస్తుదారులు వెంటనే జీపీఓలకు సహకరించి సమస్య మా దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలియజేశారు

# నేడు ఫాదర్స్ డే




ఓదెల/ పెద్దపల్లి జూన్ 20(అక్షరం న్యూస్)

తల్లి తండ్రి గురువు దైవం నేస్తం ఈ ఐదు పదాలు ప్రతి మనిషికి గుర్తుండిపోయేది తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విద్యాబుద్ధులు నేర్పుతారు, దైవం అంటే ఒక నమ్మకం నేస్తం మన సొంతంగా ఏర్పాటు చేసుకున్న దోస్త్ ప్రతి మనిషికి తొలి గురువు అమ్మానాన్న.తల్లిదండ్రుల ప్రేమ వెలకట్టలేనిది.అమ్మను మించిన దైవం లేదు నాన్నను మించిన హీరో లేడు . మా నాన్న నాకు హీరో. తన కష్టాన్ని ఇష్టంగా మలిచి పిల్లల కోసం రాత్రి అనక పగలనకా ఎంతో కష్టపడి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసి పిల్లలను ఉన్నతమైన స్థానంలో చూడాలని నాన్న ఎంతో కష్టపడుతున్నాడు. తల్లిదండ్రులు ఎంత సంపాదించిన పిల్లలు ఎంత ఎత్తుకు ఎదిగిన తల్లిదండ్రులకు బుక్కెడు బువ్వ పెట్టని కొడుకులు ఉన్నారు సమాజంలో. కోట్లు కూడా పెట్టిన కొడుకు జీరోనే, కూటికి లేకున్నా నాన్న ఎప్పటికైనా హీరోనే. జీవితంలో ఎంతో ముఖ్య వ్యక్తుల్లో మొదటి అమ్మ తర్వాత నాన్న నాన్న అంటే గౌరవం బాధ్యత ఎనలేని ప్రేమ మనల్ని ప్రేమిస్తూనే మన ఎదుగుదల కోసం లేని కోపాన్ని ప్రదర్శిస్తాడు ఎన్ని జన్మలెత్తిన తండ్రి రుణం తీర్చుకోలేం ఎన్ని కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా జీవన ప్రయాణాన్ని సాగిస్తూ తన పిల్లల కోసం సర్వ స్వామి త్యాగం చేస్తూ బయటికి బాధలను అన్నిటిని ఇంట్లో కనిపించకుండా చేస్తూ ఓ రకంగా హుందాగా గంభీరంగా ఉంటూనే ఒక్కడే బతుకు భారాన్ని అనుభవిస్తాడు అమ్మ పడే కష్టాలను మనం చూడగలం కానీ నాన్న పడే కష్టాలను మనకి కనపడనీయకుండానే పెంచుతాడు నాన్న చిన్న వయసు నుంచే బెత్తం పట్టుకొని ఉండేసరికి అతన్ని చూడగానే స్కూల్లో మాస్టార్ని చూసినట్టుగా నాన్న ఏంటి అమ్మ అలా ఉంటారని అమ్మకి ఫిర్యాదు చేస్తాం కానీ అతని వయస్సు వచ్చేవరకు తెలియదు నాన్న అలా ఎందుకు ఉంటున్నారనేది అమ్మ గారం చేసే నేను గారం చేస్తే ఎలా పిల్లలు ఎదగాలంటే భయం ఉండాలి భయపెట్టాలని విషయాన్ని కనిపెట్టినట్టుగానే ఆయన లేని కోపమనే ముసుగును వేసి మన ముందు ఓ చిన్న హిట్లర్ల మారతాడు అంతలా బెదిరించే నాన్న మనం ఒక్క క్షణం ఇంట్లో లేకపోయేసరికి చిన్నపిల్లాడిలా మారి ఎక్కడ పోయారు మళ్లీ రారే అన్నట్టుగా గుమ్మం దగ్గరే ఉండి ఎదురు చూస్తాడు ఇంతటి ప్రేమ చూపించే నాన్న కోసం ఒక్కరోజు అంకితం చేయలేమా ఆయన అలా కటవుగా ఉంటారు కాబట్టి చాలామంది నాన్న భయంతో ఎదిగి జీవితంలో ఎలాంటి భయాలు లేకుండా బతుకుతున్నారు. మరి అందుకే నాన్న చేసిన త్యాగాలకు ప్రతిగాని ఆయనకి ఈ ఒక్కరోజు అంకితం చేస్తాం అదే అసలైన నాన్న కథ

## వెనుకబడిన విద్యార్థుల ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

• ఎంఈఓ రమేష్



ఓదెల/ పెద్దపల్లి,జూన్ 20 (అక్షరం న్యూస్)

పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు రమేష్ తెలిపారు శనివారం

మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరం 2025-26 లో ఉపాధ్యాయులు కలిసికట్టుగా పనిచేయడం వలన ఎఫ్ఎల్ఎన్ లో రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడం జరిగిందని తెలిపారు. అలాగే ఇప్పుడు నుంచి కూడా అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం 2026-27లో అంకితభావంతో విద్యాబోధన చేస్తూ,నాణ్యమైన విద్యతో మండలాన్ని ఉన్నత స్థానంలో నిలపడం కోసం వార్షిక విద్యా ప్రణాళిక ఎలా తయారు చేసుకోవాలో,ఎలా విద్యార్థులకు బోధన చేయాలో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. అలాగే సమావేశంలో ఉపాధ్యాయుల సూచనలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రతి పాఠశాలకు ఒక లక్ష్యాన్ని నిర్దేశించడం, వెనుకబడిన విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఒక ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవడం తో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు.అలాగే ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ వంద శాతం ప్రతిరోజు ఉపాధ్యాయులకు విద్యార్థులకు తీసుకోవాలని సూచించారు.తరగతి గదిలో బోధనోపకరణాలు ఉపయోగిస్తూ, ఇంటరాక్టివ్ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు తొందరగా అర్థమవుతుందని,తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం ఉపాధ్యాయులందరికీ గర్వకారణమని తెలిపారు.పొత్కపల్లి హెచ్ఎం గా నూతనంగా నియమితుడైన శ్రీనివాస్ ను ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఓదెల క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ, పొత్కపల్లి క్లస్టర్ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సురేష్ ఆర్పీగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలలప్రధానోపాధ్యాయులు,అలాగే సిఆర్పిలు పాల్గొన్నారు.

## ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -20(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు .... పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్ విద్యార్థుల చేత వివిధ రకాల ఆసనాలు సూర్య నమస్కారాలు చేయించారు ... అదేవిధంగాఉపాధ్యాయులు యోగ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు లు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక మనిషి ఆరోగ్యంగా జీవించడానికి యోగ చేయడం నేర్చుకోవాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని , విద్యార్థులు , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 20 (అక్షరం న్యూస్):

రామగిరి మండలంలోని సాయిరాం గార్డెన్‌లో శనివారం బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి -- కావ్యల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వధూవరులతో ఫోటోలు దిగుతూ వారికి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, నవపేట్ గ్రామ సర్పంచ్ రోడ్డ మౌనిక కుమార్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, బేగంపేట గ్రామ ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య, బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కలవల శంకర్, ఎల్లే రామ్మూర్తి, బేగంపేట్ గ్రామ వార్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.వివాహ వేడుక ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.

## ఒంట్లో వేడి పెరిగి చాలా ఇబ్బందిగా ఉందా.. ఈ టిప్స్ మీ కోసమే..!

ఎండాకాలం వచ్చిందంటే చాలు ఎండలు మండిపోతాయి. ఈ ఎండలవల్ల నిత్యం శరీర ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. శరీరం డీహైడ్రేట్ అవుతుంది. దాంతో తరచూ ఒళ్లు అలసిపోయి నీరసం ఆవహిస్తుంది. ఏం చేయాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. శరీరం సహకరించదు. అలాంటి పరిస్థితి రావద్దంటే శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. శరీర ఉష్ణోగ్రతలు పెరుగకుండా చూసుకోవాలి. అందుకోసం కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. మరి ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు చూద్దాం..

1. రోజూ రెండు కప్పుల తాటి బెల్లం కలిపిన నీళ్లను తాగడం ద్వారా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.
2. ప్రతి రోజూ క్రమం తప్పకుండా నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా కూడా శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోయి చల్లబడుతుంది.
3. అదేవిధంగా రోజూ ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దు తిరుగుడు నూనెతో శరీరానికి మర్ధన చేసుకుని స్నానం చేయడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది.
4. క్రమం తప్పకుండా ఎర్ర మందారం టీ తాగడంవల్ల కూడా శరీర ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.
5. కుంకుమ పువ్వు కలిపిన పాలు తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.
6. అంతేగాక మెంతులను వేయించి, పొడిచేసి రోజూ గోరు వెచ్చటి నీటితో కలిపి తాగడం ద్వారా కూడా ఒంట్లో వేడిని తగ్గించుకోవచ్చు.
7. సోంపు, జీలకర్ర, ధనియాలు రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు తాగడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది.
8. దానిమ్మ గింజల్లో కూడా శరీరంలోని వేడిని తగ్గించే లక్షణం ఉంది. రెండు మూడు రోజులకు ఒకసారైనా దానిమ్మ గింజలు తినడం లేదా దానిమ్మ రసం తాగడంవల్ల శరీరం చల్లగా ఉంటుంది.
9. అదేవిధంగా వేడిచేసే ఆహార పదార్థాలైన పుల్లటి పండ్లు, బీట్‌రూట్‌లు, క్యారెట్‌లను వేసవిలో ఎక్కువగా తినకుండా ఉండటం ద్వారా కూడా శరీర ఉష్ణోగ్రతలను అదుపులో పెట్టుకోవచ్చు.

## దేశంలో ఏటా పెరిగిపోతున్న కిడ్నీ వ్యాధులు..

**• 30 ఏళ్ల నుంచే పరీక్షలు తప్పనిసరి అంటున్న నిపుణులు..**

మూత్రపిండాల ఆరోగ్యం సాధారణంగా తీవ్ర లక్షణాలు కనిపించే వరకు నిర్లక్ష్యానికి గురవుతుంటుంది. అయితే ప్రస్తుతం దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిభారత్‌లో ప్రధాన ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. ఇతర వ్యాధులతో పోలిస్తే కిడ్నీ సమస్యలు చాలా కాలం వరకు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండా మెల్లగా అభివృద్ధి చెందుతాయి. లక్షణాలు బయటపడే సమయానికి కిడ్నీలకు గణనీయమైన నష్టం జరిగే అవకాశం ఉంటుంది. అందుకే 30 ఏళ్ల వయస్సు నుంచే కిడ్నీ ఆరోగ్య పరీక్షలు ప్రారంభించడం అత్యంత కీలకమని వైద్యులు చెబుతున్నారు. భారత్‌లో కిడ్నీ వ్యాధుల భారం వేగంగా పెరుగుతోంది. తాజా పరిశోధనల ప్రకారం 2011-2017 మధ్య కాలంలో సుమారు 11 శాతం ఉన్న జఖణ ప్రబలత 2018-2023 మధ్య కాలంలో 16 శాతానికి పైగా పెరిగింది. ఇది పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో సూచిస్తోంది. ఈ పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి.

## శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్- 20(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామం లో శ్రీ కృష్ణ యాదవ సంఘం శనివారం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుకు ఎల్లం,, ఉపాధ్యక్షుడిగా మందాటి నాంపల్లి,క్యాషియర్ కాసులవాద మహేష్ ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు ఈ కార్యక్రమం లో జంపల్లి తిరుపతి, కాసులవాద శ్రీనివాస్, కాసుల వాద శ్రీకాంత్, మందాటి మహేందర్, జంపల్లి ఎల్లయ్య, జంపల్లి హరీష్, చెరుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు


## కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతుల పట్ల శాపంగా మారింది

- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూన్ 20 / : శనివారం రోజు మండల ఆలేరు పట్టణం లో ని స్థానిక రహదారి బంగ్లా లోని మీడియా సమావేశం లో పాల్గొన్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల తీసుకున్న నిర్ణయం శాపంగా మారింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎంత ధాన్యం కొనుగోలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అంతే కోనుగోలు చేస్తామనడం సిగ్గుచేటు.. .రైతులకు బోనస్ ఇస్తామని ఇప్పటి వరకు వేయకుకుండా ఎగొట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం..40శాతం రైతులకు మాత్రమే రైతు రుణ మాఫీ జరిగింది యూరియా యాప్ తెచ్చి రైతులను ఇబ్బంది పెడుతున్నారు.. కెసిఆర్ పాలనలో ముందస్తు ప్రణాళికతో యూరియా ఇబ్బంది లేకుండా రైతులకు అందించామని అన్నారు. రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో వేయాలని అన్నారు.బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనీ బీజేపీ ఎంపీ లు,నాయకులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఒప్పించాలని కోరారు..కెసిఆర్ ప్రభుత్వం లో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు..

# కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీకి సైనికులుగా పని చేయాలి






- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూన్ 20 / : శనివారం రోజు ఏఐసిసి, టీపీసీసీ, మరియు డిసిసి అధ్యక్షులు, ఆలేరు శాసనసభ్యులు, మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో....నాగాయపల్లి, మరియు గోపాలపూర్, ముల్కలపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.... ఆనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్లా ఐలన్న నాయకత్వం లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, పార్టీ రెండవసారి అధికారంలోకి, వస్తుందని అభివృద్ధి పనులను సంక్షేమాలను ప్రతి పేదోడి ఇంటికి చేరవేసే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి. రాబోయే రోజుల్లో కేంద్రంలోనూ మరియు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యం అన్నారు.. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ల ఫోరం, చాడ భాస్కర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, సీనియర్ నాయకులు, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, కిషన్ నాయక్, బాలమల్లు, గణేష్, మహేందర్, చీమల కృష్ణ, బాలు నాయక్, రవి, బాలు యాదవ్, సర్పంచ్ బులి వీరన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## యూరియా సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శం

- యూరియా బుకింగ్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలి..
- బోనస్ పొందాలంటే ప్రభుత్వం గుర్తించిన ఏడు వరి రకాలనే సాగు చేయాలి..
- జిల్లాలో యూరియా కొరతకు తావులేదు..
- యూరియా బుకింగ్ యాప్‌పై డీలర్లు, వ్యవసాయ అధికారులు, రైతులకు శిక్షణ కార్యక్రమం...
- ప్రభుత్వ విప్ విజయరమణరావు..




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూన్ 20 / అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మొబైల్ ఫెర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించి యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించారు శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ. రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించగా వారు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. గత రబీ సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్–44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులు, డీలర్లను ఆదేశించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, అధికారులు మరియు ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తట్టా, పారతో పనులకు పరుగులు గ్రామీణ మహిళలకు ఆసరాగా ఉపాధి హామీ

- ఉపాధి లో మహిళ
- చెరువుల పూడిక తీత పనుల్లో చెమటడుస్తున్న వైనం
- వృద్ధాప్యంలోనూ తగ్గని అవ్వల ఉత్సాహం





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ –20(అక్షరం న్యూస్ )

ఎండలు మండిపోతున్న వేళ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో ఉపాధి కోసం కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో గ్రామీణ నిరుపేదలకు ఉపాధి హామీ పథకం పెద్ద ఆసరాగా మారింది. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ పథకం వేలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తోంది. ప్రతి గ్రామంలో తెల్లవారుజామునే తట్టా, పారా చేతబట్టుకుని మహిళలు, పురుషులు పనుల కోసం బయలుదేరుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ పనుల్లో పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్యలో పాల్గొనడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందిప్రభుత్వ ఉపాది హామీ పథకం పనులు చేయడంలో జిల్లాలో మహిళలే ముందంజలో ఉన్నారు ప్రస్తుతం పథకం కింద భూగర్భ జలాల పెంపుకు అవసరమైన వాటిని చేపట్టేందుకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారు నీటి నిల్వ కుంటలు, చిన్న చిన్న కందకాలు చెరువుల్లో పూడిక తీత,సాగు నీటి కాల్వల శుభ్రం వంటి పనులు చేపడుతున్నారుచెరువు ల్లో గట్టి పడిన మట్టిని పారతో తవ్వడం, తట్టలతో మోయడం, ట్రాక్టర్ లలో నింపడం వంటి పనులకు ఎంతో శారీరక శ్రమ అవసరం అవుతుంది, అలాంటి కష్టమైన పనులను మహిళా లు ఎంతో ఓపిక తో చేస్తున్నారు

### 67శాతం మహిళలే

.పనుల్లో 67శాతం మంది మహిళలే ఉండడం విశేషం పనుల వద్ద ఎటు చూసినా మహిళా కూలీల సందడే కనిపిస్తుంది అటు పురుషుల సంఖ్య కేవలం 33 శాతానికి పరిమితమైన అదేవిధంగా ఈ పనుల్లో మధ్య వయసుకులతో పాటు వృద్ధాప్యానికి దగ్గరగా ఉన్న అవ్వలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు "ఈ వయసులో ఇంట్లో కూర్చోకుండా పనికి ఎందుకు వస్తున్నావని" అడిగితే...రెక్కలు ఆడినన్ని రోజులు పనిచేసుకొని బతుకుతామని నమ్మకంగా చెబుతున్నారు. ఎండలు మండుతున్న లెక్కచేయకుండా వారు చూపిస్తున్న ఉత్సాహం అందర్నీ ఆకట్టుకుంటుంది

### చెల్లెంపుల్లో జాప్యం లేకుండా

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గుతున్న వేళ ఉపాధి హామీ పథకం ఎంతోమందికి భరోసాగా నిలుస్తోంది. అయితే కూలీల చెల్లింపుల్లో జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మరింత మంది ఈ పనులవైపు వచ్చే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో గ్రామీణ కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## అన్నివర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శలు

హైదరాబాద్,జూన్20 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలను నానాయాతన పెడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ చింతల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేపీ వివేకానంద మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది పేరుకే ప్రజాపాలన.. వాస్తవానికి ప్రజలను హింసించే పాలనగా సాగుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు.పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చారని కేపీ వివేకానంద తెలిపారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకున్నారని కొనియాడారు. సకాలంలో విత్తనాలు, యూరియా అందించడమే కాకుండా, సమయానికి 'రైతు బంధు' డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో వేసి, పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతకు బంగారు బాట వేశారని పేర్కొన్నారు. కానీ నేడు రేవంత్ రెడ్డి రాక్షస పరిపాలనలో రైతులంతా హింసను అనుభవిస్తున్నారని, రైతులకు నరకం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి విత్తనాలు లేవు, యూరియా కోసం రైతులు రోడ్లపై పడిగాపులు కాస్తూ యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పేరు మార్చి రైతు భరోసా అని పెట్టారని.. కానీ అది భరోసా కాదు.. రైతు మోసం అని అన్నారు. రైతు భరోసా కింద ఒక్క రైతుకు కూడా డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు.సంపూర్ణ రుణమాఫీ చేస్తానని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కేపీ వివేకానంద మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బోరంపేట పీఏసీఎస్ పరిధిలో 632 మంది రైతులకు కేవలం 13 మందికే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి గజదొంగలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనకపోతే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయదా అని పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ప్రశ్నించారని గుర్తుచేశారు. కేంద్రం వడ్లు కొనుగోలు చేయకపోతే కిషన్ రెడ్డి ఇంటి ముందు వడ్లు పోస్తానని శపథం చేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మోదీకి సరెండర్ అయిపోయాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి చేతగానితనాన్ని, దొల్లతనాన్ని, అసమర్థను ఆయన ప్రకటనలే బయటపెడుతున్నాయని అన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య ప్రక్రియ యోగా... !

హైదరాబాద్,జూన్20 మన రుషులు అందించకినే అద్భుత ఆరోగ్య ప్రక్రియ యోగా. ఆధునిక కాలంలో మనమంతా చేస్తున్న కసరత్తులకు పూర్వమే రుషులు యోగా ద్వారా మన శరీరాన్ని అదుపులో పెట్టుకోవడ మెలాగో ఆచరించి చూపారు. వేల ఏళ్లుగా ఈ యోగా అన్నది ఆనాటి దినచర్యలో భాగం. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని నిరూపితం అయ్యింది. ఇతర వ్యాయామాకంటే భిన్నమైన యోగాభ్యాసము దానిలో నిబిడీకృతంగా ఉన్న ఆద్యాత్మిక భావం కారణంగా దేశవిదేశాలలో విశేషప్రాచుర్యాన్ని సంతరించుకున్నది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడికి యోగా పరమౌషధం. యోగా చేసేవారిలో ధృఢత్వం, మానసిక ప్రశాంతతను గమనించవచ్చు. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల యోగా ప్రాచుర్యము, ఆదరణ అమోఘమైనది. పాశ్చాత్య దేశీయులకు యోగా మీద ఉన్న విశేషమైన మక్కువ, ఆకర్షణ లోక విదితం. బుద్ధ ఆరామలాలో ఇచ్చేశిక్షణలో యోగా కూడా ఒక భాగమే. వారి వేషధారణ క్రమశిక్షణ ప్రపంచ ప్రాముఖ్యత ఆకర్షణ సంతరించుకున్నది. భారతీయ సంప్రదాయిక యోగశిక్షణా తరగతులను అనేక దేశాలలో నిర్వహిస్తున్నారు. ఇతర వ్యాయాయములు శరీరదారుఢ్యాన్ని మాత్రమే మెరుగు పరచడములోదృష్టిని సారిస్తాయి. యోగా భ్యాసము ధ్యానం, ప్రాణాయామం లాంటి పక్రియలు మానసిక ఏకాగ్రత వలన మానసిక ప్రశాంతతను కలిగించి మానసిక ఆరోగ్యానికి కూడా దోహద పడుతుంది. మానసిక వత్తిడులు, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని ప్రయోగాత్మకంగా యోగా నిరూపించింది. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నది. ప్రధాని మోడీ చొరనవతో ఐక్యరాజ్య సమితి జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి అంగీకరిం చింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా 21న అంతర్జాతీయ యోగా జరుపుకుంటున్నాం. ఇది భారతీయులకు గర్వకారణంగా చెప్పుకోవాలి. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. దీంతో అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపడానికి నిశ్చయించారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో



అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. మన యోగా గురించి వేల ఏళ్ల క్రితం ఆచారంలో ఉన్నట్లు పురాణాలు, ఇతిహాసాల్లో ఉంది. ఈశ్వరుడు తపస్సు చేస్తున్నప్పుడు పద్మాసనంలో ధ్యానయోగంలో ఉన్నట్లు పురాణాలలో వర్ణించబడి ఉంది. లక్ష్మీదేవి ఎప్పుడు పద్మాసినియే, మహా విష్ణువు నిద్రను యోగనిద్రగా వర్ణించబడింది. తాపసులు తమ తపసును పద్మాసనంలోనే చేసినట్లు పురాణ వర్ణన. ఇంకా లెక్కకు మిక్కిలి ఉదాహరణలు హిందూ సంప్రదాయంలో చోటు చేసుకున్నాయి. బుద్ధ సంప్రదాయంలో, జైన సంప్రదాయం లోను, సన్యాస శిక్షణలోను యోగా ప్రధాన పాత్ర పోషిస్తుంది. సింధు నాగరికత కుడ్య చిత్రాల ఆధారంగా యోగా వారి నాగరికతలో భాగంగా విశ్వసిస్తున్నారు. 11 వ శతాబ్దమున ఘూరఖ్స్ నాద్ శిశ్యుడగు స్వామి స్వాత్వారామ ముని హఠయోగం అను యొగ శాస్త్ర గ్రంథం వ్రాసి యున్నారు. ఇందులో ఆసనములను, ప్రాణాయామ పద్ధతులను, బంధములను, ముద్రలను, క్రియలను సవిస్తారముగ వ్రాసి యున్నారు. అనేక వేల ఆసనములలో 84 ఆసనములను ముఖ్యమైనవిగా చెప్పబడినవి. ముఖ్యముగ ధ్యానమునకు కావలసిన సుఖాసనము, సిద్దాసనము, అర్ధ పద్మాసనము, పద్మాసనములు ముఖ్యమని చెప్ప బడింది. ఇదె విధముగ పాతంజలి యొగ శాస్త్రమున – స్థిరసుఖ మాసనమ్– అని ఆసనము నకు నిర్వచనము ఉంది. ప్రాణాయామ సాధనలో – సూర్య భేదన, ఉజ్జాయి, శీతలి, సీత్కారి, భస్త్రిక, భ్రామరి, ప్లావని, మూర్ఛ – ఇతి అష్ట కుంభకాని వంటి 8 ప్రాణాయమములు చెప్ప బడెను. జాలంధర బంధము, మూల బంధము, ఉడ్యాన బంధము – ఈ మూడు బంధములు ముఖ్యమని చెప్పబడెను. ముద్రలలో మహాముద్ర, మహాబంధ, మహాభేధ – ముఖ్య మగు ముద్రలుగ చెప్ప బడెను. శరీరమునకు బహిర్ అంతర్ శుచి చాల అవసరముగ ఈ హఠయొగమున ప్రధాన అంశముగ చెప్పబడింది.–ధవుతి, నేతి, వస్తి, నౌలి, త్రటకం, తధా కఫాల భాతి ఏతాని షట్ కర్మాణి – అని వివరణగలదు.. అంటే యోగాలో ఏయే ఆసనం వేస్తే..ఏయే అవయవం బాగా పనిచేస్తుందన్న విషయం దాగివుంది. అందుకే శరీరాన్ని మన అదుపులో ఉంచుకుని శారీరక, మానసిక ప్రశాంతతను పొంతేందుకు చేసే విధానమే యోగ. యోగతో ఆరోగ్యం మన స్వాధీనంలో ఉంటుంది. శ్వాస ప్రక్రియ వలన ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. అలాగే మన జఠరం బాగా పనిచేసి అవయవాలు పనిచేయ డానికి దోహదపడుతుంది. ఇలాంటి యోగను ఏటా అంతర్జాతీయంగా జరుపుకోవాలన్న నిర్ణయం వల్ల ఇప్పుడు ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను గుర్తించారు. మన నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఆరోగ్యం మన అదుపులో ఉంటుంది. శరీరం అదుపులో ఉంటుంది. దీనిని ప్రతి ఒక్కరూ భాగం చేసుకుంటే జీవితం సుఖమయంగా సాగగలదు.

# దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- యోగాకు గుర్తింపు తెచ్చిన ఆధ్యాత్మిక వేత్త బాబా రాందేవ్
- ఉండవల్ల గుహల వద్ద అంతర్జాతీయ యోగా నిర్వహణ
- బాబాతో కలసి ఆసనాలు వేసిన చంద్రబాబు
- చంద్రబాబు విజినరీ నేత అన్న బాబా రాందేవ్



అమరావతి,జూన్20 దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాందేవ్ బాబా శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా పక్రియలను రాందేవ్ బాబా సీఎంకు వివరించారు. బాబారామ్‌దేవ్‌తో కలిసి సీఎం యోగా సాధన చేశారు. రామ్‌దేవ్ శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యోగాకు.. రాందేవ్ బాబా మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. యోగా సాధనతో ఆయన అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. ఆయన శిక్షణలో యువత యోగాసనాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందన్న సీఎం.. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాలు యోగాను అనుసరిస్తున్నాయని వివరించారు. బాబారామ్‌దేవ్ ఏదైనా చేయగలరన్నారు. యోగాకు.. రామ్‌దేవ్ మంచి గుర్తింపు తీసుకొచ్చారని

కొనియాడారు. యోగా మన సంప్రదాయం, విజ్ఞానం, వారసత్వ సంపద అని చెప్పుకొచ్చారు. ప్రస్తుత సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందని సీఎం అన్నారు. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమని తెలిపారు. దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఏపీ మారనుందని పేర్కొన్నారు. ఉండవల్లి కొండల వద్ద యోగా.. చాలా అందమైన ఆలోచన అని అన్నారు. అమరావతి కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ నేషన్స్‌ను ఒప్పించి ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆంధప్రదేశ్‌లో ప్రస్తుతం 31శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. రాందేవ్‌బాబా మాట్లాడుతూ.. అభివృద్ధి, విజన్ కలిగిన సీఎం.. చంద్రబాబు అని కితాబిచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే విజన్ ఉన్న నాయకుడని అన్నారు. గత 30 సంవత్సరాలుగా చంద్రబాబు ఏం అడుగుతారో.. తాము అది చేస్తున్నామని తెలిపారు. యోగా మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమని రామ్‌దేవ్ బాబా తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అందర్నీ సమానంగా చూస్తారని.. అందుకే ప్రజలు ఆయన్ను దేవుడిలా భావిస్తారన్నారు. అమరావతి దేవతల రాజధాని అని.. ఇక్కడ 40 శాతం పచ్చదనం, 60 శాతం నిర్మాణాలు ఉంటాయన్నారు. ఇది దేవ భూమి అని వెల్లడించారు. స్విట్జర్లాంట్ కోసం వెళ్లాల్సిన అవసరం లేదని... ఆంధప్రదేశ్ వస్తే చాలని చెప్పారు. ఇక్కడి మామిడికాయలు, అరటిపండ్లు చాలా బాగుంటాయని.. ఎందుకంటే వాటిని సహజ సిద్ధంగా పండిస్తారని తెలిపారు. ఈసారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' పేరుతో నిర్వహిస్తున్నామని రామ్‌దేవ్ బాబా పేర్కొన్నారు.



## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు




హైదరాబాద్,జూన్20 శనివారం బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 220 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 200 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 170 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,46,080 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,33,900 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,09, 560 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినోత్సవం

### ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు, పవన్ శుభాకాంక్షలు

అమరావతి,జూన్20 శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రపతికి రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బర్త్ డే విషెస్ తెలియజేశారు. దేశానికి ద్రౌపది ముర్ము అందిస్తున్న సేవల్లో విజయం సాధించాలని సీఎం ఆకాంక్షించగా, నాయకులు కావాలనుకునే ప్రతి ఒక్కరికీ రాష్ట్రపతి ముర్ము నిజమైన స్ఫూర్తిదాయకమని పవన్ అన్నారు. 'భారత రాష్ట్రపతి ద్రౌపది

ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు. ఆమె జీవితం, ప్రజాసేవ దేశవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ద్రౌపది ముర్ము మంచి ఆరోగ్యంతో ఉండాలని, దేశానికి ఆమె అందిస్తున్న గొప్ప సేవల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ చంద్రబాబు పోస్ట్ చేశారు. 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. నగర్ పంచాయతీ కౌన్సిలర్‌గా సేవలందించడం నుంచి భారతదేశ ప్రథమ పౌరురాలిగా ఎదిగే వరకూ.. ఆమె సాగించిన అద్భుత ప్రయాణం, ప్రజాసేవకులు, నాయకులు కావాలనుకునే ప్రతి ఒక్కరికీ నిజమైన స్ఫూర్తిదాయకం. ఇది అట్టడుగు స్థాయి ప్రజాస్వామ్య బలానికి, అంకితభావంతో కూడిన ప్రజాసేవ శక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. దేశ సేవలో ఆమెకు మంచి ఆరోగ్యం, దృఢత్వం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని జగన్నాథ స్వామిని ప్రార్థిస్తున్నాను' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## నీట్ అడ్మిట్ కార్డుల్లో లోపాలు

- మహారాష్ట్ర విద్యార్థికి అరబ్ ఎమిరేట్స్ సెంటర్
- ఖంగుతిన ఎటిఎకు సమాచారం ఇచ్చిన విద్యార్థి
- పొరపాటును సవరించి, కొత్త కేంద్రం అలాట్‌కు హామీ




న్యూఢిల్లీ,జూన్20 నీట్ రీ-ఎగ్జామ్‌కు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జారీ చేసిన అడ్మిట్ కార్డులో లోపాలు బయటపడ్డాయి. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన ఓ అభ్యర్థికి.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుధాబీలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్పందించిన ఎన్‌టీఏ.. సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపింది పరీక్షకు ఒకరోజు ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. నీట్ రీటెస్టుకు సమయం దగ్గరపడుతోన్న నేపథ్యంలో అబ్దుల్లా మహ్మద్ తాలిబ్ అనే అభ్యర్థి.. శుక్రవారం సాయంత్రం తన అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్షా కేంద్రాన్ని చూసి అవాక్కయ్యాడు. అబుధాబీలోని ఓ భారతీయ స్కూల్‌లో ఎన్‌టీఏ అతడికి పరీక్షా కేంద్రాన్ని కేటాయించింది. ఈ అడ్మిట్ కార్డుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. తాము ఇచ్చిన ఆప్షన్లలో అలాంటి కేంద్రం ఏదీ లేదని విద్యార్థి తండ్రి మీడియాతో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల్లోపు కొత్త అడ్మిట్ కార్డు జారీ చేస్తామని తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. సమయం తక్కువగా ఉన్నందున నాగ్‌పుర్‌నే పరీక్షా కేంద్రంగా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో తన కొడుకు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్యపై ఎన్‌టీఏ కూడా స్పందించింది. సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సమస్యను పరిష్కరిస్తున్నామని.. కొన్ని గంటల్లోనే ఆ విద్యార్థికి పరీక్షా కేంద్రాన్ని కేటాయిస్తామని స్పష్టంచేసింది. కాగా.. అడ్మిట్ కార్డులో వ్యక్తిగత వివరాలు, పరీక్ష కేంద్రాలు ఇతర ముఖ్యమైన అంశాల్లో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈసందర్భంగా ఎన్‌టీఏ అభ్యర్థులకు సూచించింది. ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో రద్దయిన నీట్ ఎంట్రన్స్ పరీక్షను నేడు మరోసారి నిర్వహించనున్న విషయం తెలిసిందే. రీ-నీట్ అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకుని చూస్తే జరిగిన పొరపాటు గురించి తెలిసిందని అబ్దుల్లా మొహమ్మద్ తాలిబ్ అనే విద్యార్థి తెలిపాడు. తాను భారత్‌లో ఉంటే తన పరీక్ష కేంద్రం మాత్రం యూఏఈలో ఉన్నట్టు అడ్మిట్ కార్డులో కనిపించిందని అన్నాడు. నాగ్‌పూర్‌లో పరీక్ష కేంద్రం కోసం అతడు దరఖాస్తు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయం ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లగా సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని సంస్థ తెలిపినట్టు విద్యార్థి తండ్రి తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని, సవరించిన అడ్మిట్ కార్డును జారీ చేస్తామని పేర్కొన్నట్టు చెప్పారు. ఈ మేరకు ఎన్‌టీఏ నుంచి ఈమెయిల్ వచ్చిందని వెల్లడించారు.

# ప్రక్షాళన దిశగా ఢిల్లీ క్యాపిటల్స్

ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ చేరలేకపోయిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో భారీ ప్రక్షాళన మొదలైంది. ఐపీఎల్ 2027 కోసం భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమించేందుకు డీసీ చర్చలు జరుపుతోంది. ప్రస్తుతం కోచింగ్ స్టాఫ్‌లో ఉన్న వేణుగోపాల్ రావు, హేమంగ్ బదానీ, మునాఫ్ పటేల్‌లను తప్పించనుంది. మరోవైపు, లక్నో సూపర్ జెయింట్స్ నుంచి రిషభ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తెచ్చుకుని, అతడికి బదులుగా కుల్‌దీప్ యాదవ్‌ను ట్రేడ్ చేసేందుకు కూడా ఢిల్లీ పావులు కదుపుతోంది!ఐపీఎల్ 2026లో పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో భారీ ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా కోచింగ్ స్టాఫ్ విషయంలో ఆ ఫ్రాంఛైజీ కీలక నిర్ణయం తీసుకుంటోంది. గత సీజన్‌లో 14 పాయింట్లతో ఆరో ప్లేసులో నిలిచింది డీసీ. ఈ నేపథ్యంలో కోచింగ్ బృందంలో సమూల మార్పులు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. వేణుగోపాల్ రావు, హేమంగ్ బదానీ, మునాఫ్ పటేల్‌ను తప్పించనున్నట్లు తెలుస్తోంది. భారత మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్‌ను బ్యాటింగ్ కోచ్‌గా తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఐపీఎల్ 2027 కోసం ఫ్రాంఛైజీకి బ్యాటింగ్ కోచ్‌గా ఉండాలని డీసీ.. యువరాజ్‌ను సంప్రదించిందట. అందుకు యువీ కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది. దీంతో వచ్చే సీజన్‌లో అతడు ఢిల్లీ క్యాపిటల్స్ కోచింగ్ స్టాఫ్‌లో కనిపించే అవకాశం ఉంది. హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్‌లుగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై ఢిల్లీ క్యాపిటల్స్ ప్రస్తుతం ఫోకస్ పెట్టింది.కాగా టీమిండియా... టీ20 ప్రపంచకప్ 2007, వన్డే ప్రపంచకప్ 2011 గెలవడంలో యువీ కీలక పాత్ర పోషించాడు. ఈ



రెండు టోర్నీల్లోనూ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అంతేకాకుండా ప్రస్తుతం భారత వన్డే, టెస్ట్ జట్టు సారథి శుభ్‌మన్ గిల్.. ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా ఉన్న అభిషేక్ శర్మకు సైతం మెంటార్‌గా ఉన్నాడు. పేలవ ఫామ్‌లో ఉన్నప్పుడు రిషభ్ పంత్ సైతం యువీ సలహాలు తీసుకున్నవాడే. ఇలా పలువురు క్రికెటర్ల ఆట మెరుగవ్వడంలో కీలకపాత్ర పోషించిన యువీ సేవలు వినియోగించుకోవాలని డీసీ భావిస్తోంది. అంతేకాకుండా సౌరవ్ గంగూలీకి సైతం కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇక ఆటగాళ్ల విషయంలోనూ డీసీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రిషభ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తీసుకోవాలని పావులు కదుపుతోంది. పంత్.. ఐపీఎల్ 2024 సీజన్ తర్వాత డీసీని వీడాడు. ఆపై జరిగిన వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రూ. 27 కోట్లకు పంత్‌ను తీసుకుంది. కానీ గత రెండు సీజన్లలో అతడు సారథిగా, ఆటగాడిగా విఫలమయ్యాడు. దీంతో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. దీంతో జట్టును వీడాలని అతడు డిసైడ్ అయ్యాడట. మరోవైపు పంత్‌ను జట్టులోకి తీసుని.. అతడికి బదులుగా కుల్?దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు డీసీ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# పరాగ్వే ప్లేయర్‌కు రెడ్ కార్డ్..

2026 ఫిఫా ప్రపంచ కప్ మ్యాచ్‌లో పరాగ్వే, టర్కీ జట్ల మధ్య జరిగిన పోరులో ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో ప్రత్యర్థి ఆటగాడిని దూషించాడనే ఆరోపణలతో పరాగ్వే స్టార్ ప్లేయర్ మిగ్యుల్ అల్మిరాన్రె డ్ కార్డ్ అందుకుని మైదానం వీడాల్సి వచ్చింది. కెమెరాలకు చిక్కకుండా ఉండేందుకు అతడు చేత్తో నోరు మూసుకుని మాట్లాడినప్పటికీ.. వీడియో అసిస్టెంట్ రెఫరీ టెక్నాలజీ అతడిని పట్టించేసింది. సాధారణంగా ఫుట్‌బాల్ మైదానంలో ఆటగాళ్లు తమ వ్యూహాలు ప్రత్యర్థులకు లేదా కెమెరాలకు తెలియకుండా ఉండటానికి, అలాగే 'లిప్ రీడింగ్' (నోటి కదలికలను బట్టి మాటలను గుర్తించడం) చేయకుండా అడ్డుకోవడానికి చేతులను నోటికి అడ్డంగా పెట్టుకుని మాట్లాడుతుంటారు. టర్కీతో జరిగిన ఈ కీలక మ్యాచ్‌లో మిగ్యుల్ అల్మిరాన్ కూడా ఇదే ట్రిక్ ఉపయోగించాడు. మ్యాచ్ మధ్యలో ప్రత్యర్థి ఆటగాడితో తీవ్ర వాగ్వాదానికి దిగిన అల్మిరాన్, చేత్తో నోరు మూసుకుని అసభ్య పదజాలంతో దూషించాడు. తాను కెమెరాలకు చిక్కలేదని అతడు భావించినప్పటికీ, మైదానంలో ఉన్న రెఫరీ మరియు వీఏఆర్ అధికారులు దీనిని తీవ్రంగా పరిగణించారు. చేత్తో నోరు మూసుకున్నప్పటికీ అతడు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డాడని, ప్రత్యర్థిని ఉద్దేశపూర్వకంగానే దూషించాడని ప్రాథమిక ఆధారాల ద్వారా నిర్ధారించారు. దీంతో రెఫరీ వెంటనే అతడికి 'రెడ్ కార్డ్' చూపించి మైదానం వెలుపలికి పంపించేశారు. అల్మిరాన్ వంటి కీలక ఆటగాడు రెడ్ కార్డ్ చూసి మ్యాచ్ మధ్యలోనే వెనుతిరగడం పరాగ్వే జట్టును కోలుకోలేని దెబ్బతీసింది. పది మంది ఆటగాళ్లతోనే ఆడాల్సి రావడంతో మ్యాచ్ ఫలితంపై అది తీవ్ర ప్రభావం చూపించింది. చేత్తో నోరు మూసుకుని మాట్లాడితే కెమెరాల నుంచి తప్పించుకోవచ్చనే ఆటగాళ్ల ఆలోచనను ఈ ఘటన సరిచేసింది. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న కాలంలో మైదానంలో ఎలాంటి ప్రవర్తన సాగినా దొరికిపోవడం ఖాయమని ఈ రెడ్ కార్డ్ నిర్ణయం మరోసారి నిరూపించింది. అయితే ఈ మ్యాచ్‌లో పరాగ్వే 1-0 గోల్ తేడాతో టర్కీపై నెగ్గింది.

# అభిమానితో కలసి పుష్ప రీక్రియేట్ చేసిన అల్లు అర్జున్




లుకేమియాతో బాధపడుతున్న చిన్నారి శ్రద్ధ కోరికను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీర్చారు. మేక్-ఎ-విష్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఆమెను కలిసిన అల్లు అర్జున్, 'పుష్ప' సినిమాలోని పాపులర్ మూమెంట్స్‌ను ఆమెతో కలిసి రీక్రియేట్ చేశారు. ఈ హృదయాన్ని హత్తుకునే వీడియోను అల్లు అర్జున్ టీమ్ షేర్ చేయగా, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. వీడియోలో అల్లు అర్జున్ నవ్వుతూ హాయ్ శ్రద్దా, ఎలా ఉన్నావ్? అని పలకరించారు. ఆ తర్వాత 'పుష్ప' సినిమాలోని ఐకానిక్ డైలాగ్ చెప్పమని ప్రోత్సహించారు. ఇద్దరూ కలిసి పుష్ప సిగ్నేచర్ బియర్డ్ స్ట్రోక్ చేయగా, అల్లు అర్జున్ చప్పట్లు కొడుతూ 'డ్యామ్ క్యూట్' అని మెచ్చుకున్నారు. చివరగా నువ్వు కోలుకున్న తర్వాత హైదరాబాద్‌కు రా అని చెప్పారు. ఏమవ్వాలనుకుంటున్నావ్ అని అడగగా, శ్రద్ధ డాక్టర్ అవ్వాలని ఉందని బదులిచ్చింది.

## ఓటిటిలోకి అర్జున్ బ్లాస్ మూవీ



చాలా రోజుల తర్వాత అర్జున్ తన యాక్షన్‌తో మెప్పించిన చిత్రం 'బ్లాస్ట్'. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జూన్ 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వెల్లడించింది. కొన్ని రోజులుగా దీని ఓటీటీ తేదీపై వార్తలు వస్తున్నప్పటికీ నేడు నెట్‌ఫ్లిక్స్ అధికారిక తేదీని వెల్లడించింది. సుభాష్ కె రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రీతీ ముకుందన్, అభిరామి, అర్జున్ చిదంబరం తదితరులు నటించారు.

# కాక్‌టెయిల్2 కుటుంబ కథా చిత్రం



షాహిద్ కపూర్ హీరోగా రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాక్‌టెయిల్ 2' . ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలో దీని సెన్సార్ సర్టిఫికెట్‌పై షాహిద్ కపూర్ మాట్లాడారు. ఇది కుటుంబకథా చిత్రమని దీనికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో అర్థం కాలేదని అన్నారు. సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన ఆయన దీని గురించి మాట్లాడారు. 'ఈ సినిమాలో అభ్యంతరకరమైన, అసభ్య సన్నివేశాలు ఏవీ లేవు. సినిమా మొత్తంలో అలాంటిది ఒక్క సీన్ కూడా ఉండదు. అలాంటి చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆలోచిస్తూనే ఉన్నాను. ఎంత ప్రయత్నం చేసినా నాకు అర్థం కావట్లేదు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగే కథ. కుటుంబ సభ్యులందరితో కలిసి చూసే చిత్రం అని స్పష్టం చేశారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి థియేటర్ నుంచి నవ్వుతూ బయటకు వస్తారని ఆయన అన్నారు. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా లెస్బియన్ లవ్‌స్టోరీ అంటూ జరిగిన ప్రచారాన్ని కూడా కృతిసనన్ తాజాగా ఖండించారు. ఈ చిత్రం ముగ్గురు ప్రధాన పాత్రల చుట్టూ తిరిగే ఓ ఎమోషనల్ డ్రామా అని చెప్పారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు రూ.13 కోట్లు వసూలుచేసినట్లు చిత్రబృందం తెలిపింది. ఈ వీకెండ్ కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.



# మాఇంటి బంగారం ఓపెనింగ్ కలెక్షన్స్ అదుర్స్




సమంత ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'మా ఇంటి బంగారం' థియేటర్లలో సాలిడ్ ఓపెనింగ్ సాధించింది. ట్రేడ్ వర్గాల ప్రకారం ఈ చిత్రం తొలిరోజు భారతదేశంలో రూ.5.35 కోట్ల నెట్ వసూళ్లను రాబట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఇండియా గ్రాస్ కలెక్షన్ సుమారు రూ.6.20 కోట్లుగా నమోదుకాగా. దేశవ్యాప్తంగా 2,658 షోలలో ఈ సినిమా ప్రదర్శితమైంది. ఓవర్సీస్ మార్కెట్ నుంచి మరో రూ.4.50 కోట్ల గ్రాస్ రావడంతో తొలిరోజు వరల్డ్‌వైడ్ గ్రాస్ కలెక్షన్ రూ.10.70 కోట్లకు చేరింది. రిజియన్ వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి రూ.4.75 కోట్ల గ్రాస్‌తో టాప్‌లో నిలిచాయి. కర్ణాటకలో రూ.90 లక్షలు, తమిళనాడులో రూ.38 లక్షల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి. తెలుగు 2ఆ వెర్షన్‌కు ఆక్యుపెన్సీ రోజంతా పెరుగుతూ వచ్చింది. ఉదయం షోలకు 26.15 శాతం ఉన్న ఆక్యుపెన్సీ, రాత్రి షోలకు 51.38 శాతానికి చేరింది. ప్రీమియం తెలుగు ఇఖఎఖ ఫార్మాట్‌కు 96 శాతం ఓవరాల్ ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్‌లో దాదాపు హౌస్‌ఫుల్స్ పడగా, రాత్రి షోలకు 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చింది. 'ఖుషి' 2023 తర్వాత సమంత తెలుగు సినిమాలో లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ఇదే కావడంతో ఈ సినిమాపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆ అంచనాలను నిజం చేస్తూ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, మంజుష, శ్రీముఖి,శ్రీలక్ష్మి కీలక పాత్రల్లో నటించారు.

# సోషియో ఫాంటసీగా నాగబంధం

## ట్రైలర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం




యువ నటుడు విరాట్ కర్ణ, గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పిసిఎక్స్ థియేటర్‌లో యూనిట్ సభ్యుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అభిషేక్ పిక్చర్స్, ఎన్‌ఐకే స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా మారారు. ట్రైలర్‌లో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్ అన్నీ తెలుగు సాంకేతిక నిపుణులే రూపొందించడం విశేషం. పురాతన ఆలయాలు, గ్రాఫిక్స్ విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం మరియు చారిత్రక అంశాల నేపథ్యంలో మైథాలజీ అడ్వెంచర్ స్పెక్టకిల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమాలో విరాట్ కర్ణ శివ తరహా మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ పవర్‌ఫుల్ పాత్రలో మెరవబోతోంది. వీరితో పాటు ఐశ్వర్యా మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జునైద్ కుమార్ మరియు అబీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు భారీ హైప్ తీసుకొచ్చింది. విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు గ్రాండ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని, ప్రతి రూపాయి తెరపై స్పష్టంగా కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న చరిత్రను తర్వాత తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుందని హీరో విరాట్ కర్ణ చెప్పారు. 'నాగబంధం' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు మలయాళం, తమిళం, హిందీ భాషల్లో జూలై 03న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609